నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
శనివారం
26 । జులై,2025



# వైద్య సేవలు ఎలా అందుతున్నాయి?


**సిరిసిల్ల జులై 25 నవభూమి బ్యూరో:** ప్రజలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వీర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ వీర్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై ప్రజలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అడిగి తెలుసుకున్నారు. వీర్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది, ఓపీ రిజిస్టర్, మందులు, వైద్యం అందించే గదులను పరిశీలించారు. పీ హెచ్ సీ ద్వారా నిత్యం ఎందరికి వైద్యం అందిస్తున్నారో డాక్టర్ నుంచి వివరాలు తెలుసుకున్నారు.దవాఖాన కు వైద్య చికిత్స కోసం వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. వారి ఆరోగ్య సమస్యల పై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి గత నవంబర్ నెలలో శంకుస్థాపన చేసిన పనులు ఇంకా మొదలు పెట్టకపోవడం పై ఆర్ అండ్ బీ డీఈ కి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం సందర్భంగా ఏఐ ఆధారిత పరీక్షలు ప్రారంభించిన ఫెర్టీ9




**కరీంనగర్, జూలై 25(నవభూమి):** ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్ కరీంనగర్లో నిర్వహించిన కార్యక్రమంలో, పురుషుల వంధ్యత్వ నిర్ధారణ కోసం అత్యాధునిక కృత్రిమ మేధా ఆధారిత వీర్య విశ్లేషక యంత్రం లెన్సూక్ ఎక్స్12 ప్రోను ప్రవేశపెట్టింది. ఇది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అన్ని కేంద్రాల్లో ఇటువంటి సాంకేతికతను వినియోగించనున్న తొలి ఐవిఎఫ్ సంస్థగా ఫెర్టి9 నిలిచేలా చేసింది.ఈ సందర్భంగా, ఫెర్టి9 సాయంతో గర్భధారణ పొందిన జంటలు తమ విజయ గాథలను పంచుకున్నారు. "చటుగెదర్ఇన్ఐవిఎఫ్" అనే ప్రచారాన్ని ప్రతిబింబించే కేక్ కటింగ్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.దేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు అవసరమైన స్థాయికంటే తక్కువగా 1.9కి పడిపోవడం, రాష్ట్రాల్లో ఇది 1.7, 1.8గా ఉండటం వంటి పరిస్థితుల్లో సమగ్ర పునరుత్పత్తి సంరక్షణ అవసరమవుతోంది. ముఖ్యంగా పురుషుల వంధ్యత్వం పై శాస్త్రీయంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉద్భవించింది."డిఎన్ఏ ఫ్రాగ్మెంటేషన్ ఎక్కువగా ఉన్నప్పుడు గర్భస్రావాల రిస్క్ పెరిగే అవకాశముంది. అయితే ఈ సాంకేతికతతో కొన్ని నిమిషాల్లోనే వేలాది వీర్యకణాలను విశ్లేషించి, వాటి నాణ్యతను ఖచ్చితంగా అంచనా వేయవచ్చు," అని డాక్టర్ బిజి తెలిపారు.సాంప్రదాయ పరీక్షలు వీర్యకణాల్లో ఉండే అంతర్గత డిఎన్ఏ నష్టాన్ని గుర్తించలేవు. కానీ ఈ యంత్రం కేవలం ఆరు నిమిషాల్లో 3,000 కణాలను విశ్లేషించగలదు. వీర్యకణాల సంఖ్య, చలనం, ఆకృతి, డిఎన్ఏ సమగ్రత వంటి అంశాలపై వివరాలను అందించగలదు. ఇది శిశువు అభివృద్ధిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది."సంతాన సమస్యల్లో మగవారి వంతు సగం ఉన్నప్పటికీ, తొలి దశలో 95 శాతం సంప్రదింపులు మహిళలే చేస్తుంటారు. ఈ అసమతుల్యత మారాల్సిన సమయం వచ్చింది," అని డాక్టర్ జ్యోతి తెలిపారు. ఫెర్టి9 ప్రవేశపెట్టిన ఈ అత్యాధునిక పరీక్షా విధానం ద్వారా అవసరంలేని చికిత్సలు, ఖర్చులు, భావోద్వేగ ఒత్తిడిని తగ్గించవచ్చు.ఈ కార్యక్రమానికి అనుగుణంగా, ?599కి ప్రత్యేక పరీక్ష ప్యాకేజీని ఫెర్టి9 అందిస్తోంది. ఇందులో నిపుణులతో సంప్రదింపులు, స్కాన్, హార్మోన్ పరీక్షలు, వీర్య పరీక్షలు ఉన్నాయి. జూలై 31 లోపు చికిత్స ప్రారంభించేవారికి ఐయుఐపై 50 శాతం, ఐవిఎఫ్ పై 25 శాతం రాయితీ లభిస్తుంది.ఈ కొత్త ప్రారంభంతో, ఫెర్టి9 శాస్త్రీయంగా ఆధారిత, దంపతులకు భరోసానిచ్చే సంరక్షణకు కట్టుబడి కొనసాగుతోంది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్



**ఎల్లారెడ్డిపేట జులై 25 నవభూమి:** ఎల్లారెడ్డిపేట ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మట్టి అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రం, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల తురకాశీపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి సమస్య ఉన్నదని కలెక్టర్ దృష్టికీ తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి కోసం సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా మండలాల తహసీల్దార్ల దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీఓలు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా నిర్మించుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు

## చింతకాని ఉన్నత పాఠశాలలో లైబ్రరీ ఆవశ్యకతపై అవగాహన

### ప్రతి పాఠశాలలో ఒక లైబ్రరీ ఏర్పాటు చేయాలి

**కాటారం,జూలై 25 నవభూమి ప్రతినిధి:** పాఠశాలలలో లైబ్రరీ యొక్క ఆవశ్యకతను విజయవంతం చేయడానికి గురువారం రోజున పాఠశాలల ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు చింతకాని ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ప్రతి పాఠశాలలో ఒక లైబ్రరీ ఏర్పాటు తప్పనిసరి చేస్తూ ప్రతిరోజు ఒక పీరియడ్ లైబ్రరీ కి కేటాయిస్తూ దాని నిర్వహణ కోసం ఉపాధ్యాయులకు ప్రాముఖ్యత పిల్లలచే పుస్తక పఠన వ్యూహాలు నిర్వహణ కోసం ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. దీనిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శైలజ, ఆర్పీలు సత్యనారాయణ,గీతా,పరమేశ్వర్, మోహన్, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.





### నేరాల నియంత్రణలో,నిందుతులను పట్టుకోవడంలో

# పోలీస్ జగిలాలు పాత్ర కీలకం

◆ పోలీస్ జాగిలాలకు నుతంగా నిర్మించిన గదులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే.ఐపిఎస్



**సిరిసిల్ల జులై 25 నవభూమి బ్యూరో:** పోలీస్ జగిలాలు (పోలీస్ డాగ్స్)నేర పరిశోధన,భద్రతా చర్యలు,మాదకద్రవ్యాల నియంత్రణ,విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయిని,శిక్షణా సామర్థ్యం వల్ల విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నామని ఎస్పీ గారు తెలిపారు.పోలీస్ జగిలాల సంరక్షణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాటి కోసం నూతనంగా నిర్మించిన గదులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం,సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ,ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయిని అన్నారు. మాదకద్రవ్యాలు (డ్రగ్స్), బాంబులు (ఎక్స్ప్లసివేస్), ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయిని జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో ఆధారాల సేకరణలో వీటి పనితీరు ప్రశంసనీయమైనది అని అన్నారు. పోలీస్ జగిలాలకు అధునాతన శిక్షణ,వైద్య సంరక్షణ, తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు జగిలాలు ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన హ్యాండ్లర్స్ ఉన్నారని వెల్లడించారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు కృష్ణ, మొగిలి, నటేష్,ఆర్.ఐ లు రమేష్,యాదగిరి,ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు, డాగ్స్ హ్యాండ్లర్స్ కార్తీక్,సురేష్, శ్రీనివాస్, కిరణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారి గుడికి సంకెళ్లు!

◆ గుడిని గుడిస్థలాన్ని కబ్జా చేశారు

◆ ఆలయ దాత వడ్డే సత్యనారాయణ



**చేవెళ్ల, జూలై 25, నవభూమి:** పట్టా భూమి అయినా దేవాలయ భూమితో పాటు గుడిని కూడా కబ్జా చేసి గుడికి తాళం వేశారని గుడిని నిర్మించిన దాత చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామానికి చెందిన వడ్డే సత్యనారాయణ కంటతడి పెట్టారు. తంగడపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 118,119 లలో తమకు మొత్తం 10 ఎకరాల 30 గుంటల పట్టభూమి ఉండేదని ఇట్టి భూమిలో సత్యనారాయణ తండ్రి వడ్డే వెంకటయ్య 35సంవత్సరాలక్రితమే ఎల్లమ్మతల్లి దేవాలయాన్ని నిర్మించారు. గుడికి వచ్చే భక్తుల సౌకర్యర్థం స్వంత డబ్బులతో బోరు కూడా వేయించారు. అమ్మవారి గుడి తంగడపల్లి ఎక్స్ రోడ్డు ప్రధాన రహదారికి ఆనుకుని ఉండటంతో సమీప గ్రామాల ,భక్తులు ప్రజలు ప్రతి సంవత్సరం బోనాలు, మొక్కులు చెల్లించుకునేవారు. ప్రజల నుండి అమ్మవారు నిత్యం పూజలు అందుకుంటున్నది. ఇదిలా ఉండగా కొన్నేళ్ల క్రితం వడ్డే వెంకటయ్య 10ఎకరాల 28 గుంటల భూమిని విక్రయించాడు. అమ్మవారి గుడి ఉన్న 2గుంటల స్థలాన్ని మాత్రం అమ్మలేదు. వడ్డే వెంకటయ్య కుటుంబం ప్రతి సంవత్సరం 35 ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీగా ఎక్కడ ఉన్న తంగడపల్లి కి వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. అలాగే ప్రతి ఏడాది బోనాల పండుగను పురస్కరించుకొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించేవారు. తంగడపల్లి, దుద్దాగు , తలారాం, హుషన్పూర్, కొత్తపల్లి, గ్రామాల ప్రజలు నిత్యం కొలిచేవారని, నిత్యం ఈ రోడ్డుపై వెళ్లే వాహనదారులు పూజలు నిర్వహించే అమ్మవారి గుడికి సంకెళ్లు వేయటం దుర్మార్గమని అన్నారు. అయితే ప్రస్తుతం ఈ భూమిని కొన్న నగరానికి చెందిన డాక్టర్ అనిల్ అనే వ్యక్తి, వడ్డే వెంకటయ్య దేవాలయం కోసం వదిలిన రెండు గుంటల భూమిని కూడా అనిల్ కబ్జ చేశారని సత్యనారాయణ ఆరోపించారు. ఎప్పటి లాగే ఈ సంవత్సరం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించడానికి సొంత గ్రామమైన తంగడపల్లికి వచ్చిన సత్యనారాయణ కుటుంబం గుడి దగ్గరికి వెళ్లడంతో అమ్మవారి గుడి చుట్టూ ఫ్రీ కాస్ట్ వేసి ఉండటంతో సత్యనారాయణ గుళ్లోకి వెళ్లి అంత పరిశీలించారు. విషయం తెలుసుకున్న డా.అనిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారని, ఎవరైనా గుళ్లోకి వెళ్లాలంటే తన అనుమతి తీసుకోవాలని ఖరాఖండిగా తేల్చి చెప్పారని సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యార్థం గుడిలో తన తండ్రి వడ్డే వెంకటయ్య వేసిన చేతిబోరును తీసివేసిఅందులో బోరు మోటర్ దించి అనిల్ తన పొలానికి వాడుకుంటున్నారని తెలిపారు. అనిల్ కుమార్ చేసిన ఫిర్యాదుతో చేవెళ్ల పోలీసులు గుడి దగ్గరికి వెళ్లొద్దని సమస్య సద్దుమనిగే వరకు మీరు పూజలు నిర్వహించవద్దని, బోనాలు కూడా నిర్వహించకూ డదని గుడి నిర్మాణదారుడైన సత్యనారాయణను పోలీసులు హెచ్చరించారని వాపోయాడు. 35 ఏళ్లుగా అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నామని, ఇప్పుడు ప్రజలు, భక్తులు పూజలు నిర్వహించడానికి ఎవరితోనో అనుమతులు తీసుకోవడం ఏంటని తంగడపల్లి, దుద్దాగు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్యనారాయణ కుటుంబం గతంలో అమ్మవారి గుడి కోసం వదిలిన రెండు గుంటల భూమిని కూడా కబ్జా చేయడం ఏంటని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గుడి ముందు రోడ్డుపై నిలబడితే కూడా పోలీసులచేత గెంటివేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం జరిగే వరకు పోరాడతానని అన్నారు.

### ఎస్ఎస్ఆర్ 2025ఎస్ఐఆర్

# 2026 ఓటరు జాబితా ఏర్పాట్లు

◆ జిల్లా కలెక్టర్, ఎన్నికలఅధికారి రిజ్వాన్ బాషాషేక్



**జనగామ నవభూమి ప్రతినిధిజులై(25)** జిల్లాలోని ఓటరు జాబితా ఖచ్చితత సమగ్రత పారదర్శకతను కాపాడేందుకు ప్రత్యేక సార్వత్రిక సవరణ ఎస్ ఎస్ ఆర్(2025) విజయ వంతంగా పూర్తయిందని అలాగే ప్రత్యేక విస్తృతసవరణ ఎస్ఐఆర్ (2026)కు సంబంధించిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.శుక్రవారం కలెక్టరెట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎస్ఎస్ఆర్ 2025 పురోగతి:డ్రాఫ్ట్ జాబితా ప్రకటన (29అక్టోబర్.2024)నాటికి జిల్లాలో ఓటర్ల సంఖ్య 7,57,982 ఉండగా ఫైనల్ పబ్లికేషన్ (06జనవరి.2025) నాటికి 7,61,642కు చేరిందని,మొత్తం 3,660 ఓటర్లు పెరిగి 0.48శాతం వృద్ధి నమోదైందన్నారు.తుది జాబితా తర్వాత, 25జులై.2025 నాటికి మొత్తం ఓటర్ల సంఖ్య 7,67,426 కు చేరి అదనంగా5,784ఓటర్లు(0.76శాతంవృద్ధి)కి చేరారన్నారు.నియోజకవర్గం వారీగా,జనగామ 2,45,970– 2,48,245(o2,275,0.92శాతం)– గణపూర్ స్టేషన్(ఎస్సీ):2,57,357 ?2,59,095 (o1,738, 0.68 శాతం )పాలకుర్తి: 2,58,315 ? 2,60,086 (o1,771, 0.69శాతం) ఓటర్ల వివరాలు:పురుషులు: 3,77,953 (49.25 శాతం) మహిళలు: 3,89,443 (50.75 శాతం)ఇతరులు:30(0.01శాతం) మొత్తం ఓటర్లు:7,67,426పోలింగ్ స్టేషన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగాఓటర్ల సంఖ్య 1,200ను మించిపోతున్న పోలింగ్ స్టేషన్లను తగ్గించేందుకు 61 కొత్త పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదించామన్నారు జనగాం%–%25, గణపూర్ (స్టేషను) %–%19, పాలకుర్తి%–%17ఈసిఐ మార్గ దర్శకాల ప్రకారం, స్థానాలమార్పు, పేర్లమార్పులు చేయడం జరుగు తుందని, ఓటర్లు, ముఖ్యంగా కుటుంబ సభ్యులను విడదీయ కుండా చూసుకుంటామన్నారు బూత్లెవెల్ ఆఫీసర్ల శిక్షణ:2 నుండి 17జులై2025లో865బిఎల్ఓలు జాతీయ శిక్షణ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందారని, వీరు ఎస్ ఆర్ 2026పనులను విజయవంతంగా పూర్తి చేస్తారన్నారు. ఎస్ ఐ ఆర్ 1జనవరి.2026 వరకు స్పెషల్ ఇంటెన్సివే రెవిజన్ విజయ వంతంగా పూర్తిచేయడానికి అవసరమైన అన్ని ముందస్తు చర్యలు (పోలింగ్ స్టేషన్ పునర్వ్యవస్థీకరణ, సిబ్బంది నియామకం శిక్షణ, మౌలిక వసతుల నవీకరణ)చేపడుతున్నా మన్నారు.ఈసిఐ తాజా మార్గ దర్శకాల ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈసమావేశంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సి హెచ్ శ్రీకాంత్,ఎలెక్షన్ సూపరింటెండెంట్ స్వప్న, కాంగ్రెస్ పార్టీ బి.భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ, ఆర్.రవి, బి జె పి పార్టీ, ఏ.విజయ భాస్కర్, బిఎస్పి ఎం. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 27న లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్ష

**జనగామ నవభూమి ప్రతినిధి :**ఈనెల27న జరగనున్న లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. పరీక్ష నిర్వహణపైన శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ చేశారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈనెల27న స్థానిక ఏబివి కాలేజ్లో జరిగే లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్షనుఎలాంటి ఆటంకాలు ఎదురు కాకుండా పక్కాగా నిర్వహించాలన్నారు ఉదయం10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈపరీక్షకిమొత్తం173మంది హాజరవ్వనున్నారని,ఇన్విజిలేటర్లు8మంది ఉంటారన్నారు ఈపరీక్షకి ఏడి,ల్యాండ్,సర్వే కోఆర్డినేటర్,చీఫ్సూపరింటెండెంట్గా డిఎస్డివో, చీఫ్ అబ్జర్వర్గా బీసీ వెల్ఫేర్ అధికారిలు వ్యవహరించ నున్నారన్నారు. ఈసమావేశం లో పోలీస్, రెవిన్యూ, విద్యుత్, వైద్య శాఖకి చెందిన అధికారులు పాల్గొన్నారు



## నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలు అమ్ముతున్న శ్రీ చైతన్య పాఠశాల ఎంఈఓ ఆఫీస్ పక్కనే అమ్మకాలు

### పట్టుకున్న డివైఎఫ్ఐ నాయకులు



**సిరిసిల్ల జులై 25 నువ్వభూమి:** నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను విద్యార్థులకు అధిక ధరలకు అమ్ముతూ ఎంఈఓ ఆఫీస్ పక్కనే ఓ ఇంట్లో పుస్తకాల దంపును ఏర్పాటు చేయగా శుక్రవారం డి వై ఎఫ్ ఐ విద్యార్థి నాయకులు మహేష్ ఆధ్వర్యంలో పట్టుకొని ఎంఈఓకు సమాచారం అందించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం షట్టర్లో పుస్తకాలను దంపు చేసి విద్యార్థులకు వారే స్వయంగా అధిక ధరలకు అమ్ముతున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ మండిపడ్డారు. శ్రీ చైతన్య యాజమాన్యంపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు. ఎంఈఓ ఆఫీసుకు కూత వేటు దూరంలో పుస్తకాలు అమ్ముతుండడం అధికారులకు ఎందుకు తెలియడం లేదని ప్రశ్నించారు. వెంటనే పుస్తకాల స్టోర్ ను సీజ్ చేసి విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ శ్రీ చైతన్య పాఠశాల పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేదని విద్యార్థి నాయకులు తెలిపారు.


## బృహస్పతి టెక్నాలజీస్ ఉద్యోగుల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహణ




**హైదరాబాద్, జూలై 25, (నవభూమి):** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఏఐ సర్వెయిలెన్స్, ఐటీ సొల్యూషన్స్ రంగంలోని ప్రముఖ సంస్థ బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్ ఇంటర్నేషనల్ సెల్ఫ్‌కేర్ డేను పురస్కరించుకుని, సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంప్‌ను నిర్వహించింది. ఆఫీస్ సమయాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల నుండి సుమారు 100 మంది ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ హెల్త్ క్యాంప్ ప్రధానంగా నివారక ఆరోగ్య సంరక్షణ మరియు తక్కువ కదలిక, ఎక్కువ స్క్రీన్‌తో కూడిన ఉద్యోగాల్లో ఎక్కువగా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై ముందస్తు పరీక్షలను కేంద్రీకరించింది. ఈ సందర్భంగా ఉద్యోగులకు అనేక వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి కళ్ల పరీక్షలు (దృష్టి, కలర్ బ్లైండ్‌నెస్ స్క్రీనింగ్, రెఫ్రాక్షన్), గుండె ధ్వనిపై ఈసీజీలు, బిపి బ్లడ్ షుగర్ లెవల్స్, బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ), డెంటల్ చెకప్‌లు. అలాగే, జనరల్ ఫిజిషియన్లతో ఒకటికి ఒకరు సంప్రదింపుల అవకాశాన్ని కూడా కల్పించారు, తద్వారా ఉద్యోగులకు వ్యక్తిగత ఆరోగ్య మార్గదర్శనం అందించబడింది.బృహస్పతి టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాజశేఖర్ పాపోలు మాట్లాడుతూ, "ఆరోగ్యవంతమైన ఉద్యోగులే ఆరోగ్యవంతమైన సంస్థల్ని నిర్మిస్తారు. ఉద్యోగుల శ్రేయస్సును ప్రోత్సహించే ఈ హెల్త్ క్యాంప్ మా దృఢమైన కృషిలో భాగంగా భాగం," అని తెలిపారు.ఈ వెల్‌నెస్ ఇనిషియేటివ్‌కు ఉద్యోగుల నుండి మంచి స్పందన లభించగా, సంస్థ కార్యాలయ వాతావరణాన్ని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాలనే బృహస్పతి టెక్నాలజీస్ సంకల్పాన్ని ఇది ప్రతిబింబిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి ఆరోగ్య క్యాంప్‌లను సంస్థ తన అంతర్గత కార్యక్రమాల షెడ్యూల్‌లో భాగంగా మళ్లీ మళ్లీ నిర్వహించనుంది.

## ప్రతాపగిరి గుట్ట అటవీ ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా అటవీ శాఖ అధికారి

**కాటారం,జూలై 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని ప్రతాపగిరి గుట్ట అటవీ ప్రాంతాన్ని శుక్రవారం రోజున జిల్లా అటవీ శాఖ అధికారులు సందర్శించారు. భూపాలపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి,మహాదేవపూర్ అటవీ శాఖ డివిజనల్ అధికారి యం.సందీప్ లు అటవీ శాఖ సిబ్బందితో కలిసి శుక్రవారం రోజున కాటారం అటవీ రేంజ్ పరిధిలో గల ప్రతాపగిరి గుట్ట అటవీ భాగంలో అడవి రోడ్డు,కల్వర్టు లు,నీటి సదుపాయాల కొరకు ట్యాంకులు,సోలార్ విద్యుత్తు పరికరాలు ఇతరత్రా పనుల ప్రపోజల్ కొరకు అటవీ ప్రాంతంలో పర్యటించారు.ఈ పర్యటనలో బాగంగా వారి అమూల్య మైన సలహాలు సూచన లు సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాటారం రేంజ్ అటవీ శాఖ అధికారి జె.స్వాతి, డిప్యూటీ రేంజ్ అధికారి ఎచ్.సురేందర్,యామన్ పల్లి డిఆర్ఓ శ్రీనివాస్,దామెరకుంట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పి.చంద్రశేఖర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు మొయినుద్దీన్, రాజేందర్,అశోక్,సంజీవ్,బేస్ క్యాంప్ సిబ్బంది అంకూష్,డ్రైవర్లు గౌస్,రహీం, మహమూద్ పాల్గొన్నారు.



# గంజాయి కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్, రిమాండ్‌కి తరలింపు

**సిరిసిల్ల జిల్లా 25 నవభూమి బ్యూరో:** ఈ సందర్భంగా సి.ఐ మొగిలి మాట్లాడుతూ...ముస్తాబద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సూర అజయ్ రమేశ్,19 సుర ప్రదీప్ నర్సయ్య 18 వడ్డెర గూడెం గ్రామం అను ఇద్దరు వ్యక్తులు గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరలకు అమ్ముతూ వాటితో జల్సాలు చేస్తుండేవారు.గూడెం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం దగ్గర ఒక ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 109 ఉండగా అట్టి నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి ఈ రోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు.

అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు.యువత డ్రగ్స్ భారినపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు ,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు.జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి:** జన్నారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని శుక్రవారం జన్నారం పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే,కలెక్టర్ లకు పిడిఎస్ యు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.అనంతరం పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి ప్రభంజనం మాట్లాడుతూ జన్నారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక, బస్సు పాసుల కోసం అధిక డబ్బులు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని వినతిలో వివరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బారీ వర్షాలకు రైతులు ఎరువులు,పురుగు మందులు స్ప్రే చేయవద్దు

### కాటారం వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ



**కాటారం,జూలై 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో గత రెండు,మూడు రోజుల నుండి బారీ వర్షాలు కురుస్తూ ఉన్నాయని,ఇంకా మూడు రోజులు వరకు బారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియ పరుస్తుందని,కావున రైతులు పత్తి పంటలో గాని,వరి పంటలో గాని ఎరువులు యూరియా,కాంప్లెక్స్ ఎరువులు, పురుగు మందులు స్ప్రే చేయవద్దు అని మండల వ్యవసాయ శాఖ అధికారి పూర్ణిమ ఒక ప్రకటనలో తెలియజేసారు.వర్షాలకు మందులు స్ప్రే చేయడం వలన ఆ ఎరువుల న్యూట్రియెంట్స్ రన్ అప్ అయి పంటకు అందకుండా వృధా అవుతుందని రైతుల కు సూచించారు.వర్షాలు తగ్గు మొఖం అయిన తర్వాత పత్తి,వరి పంటలలో మందులు స్ప్రే చేసు కోవాలని రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి ఎంపీడీఓ

### పాలకుర్తి ఎంపీడీఓ రవీందర్



**పాలకుర్తి నవభూమి జూలై 25** జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా కార్యక్రమంలో పాలకుర్తి మండల ఎంపీడీఓ రవీందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కట్ల రాజు,గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో...శు క్రవారం గ్రామ కాంగ్రేస్ నాయకులు లోనే శ్రీనివాస్, తోడేటి చిన్న యాదయ్య,ఏలూరి యాకన్న,ఇందిరమ్మ కమిటీ మెంబెర్లు బొందుగుల కొండన్న,గన్నా సునీత,ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ పసులాది చిన్న యాకన్న,శాతపురం గ్రామ మాజీ ఉప సర్పంచ్ మారుజోడు సంతోష్, గ్రామ కాంగ్రేస్ నాయకులు పసులాది లక్ష్మయ్య,పసులాది నారాయణ,పసులాది ఎల్లయ్య,గాదరి వెంకన్న,పసులాది శివ, బీరెల్లి చిన్న నాగయ్య,తదితర ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్ యూనియన్ జిల్లా ఆర్గనైజర్‌గా లక్ష్మణ్



**పాలకుర్తి నవభూమి జూలై 25:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన రాపోలు లక్ష్మణ్ జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజర్ గా ఎన్నికయ్యారు.జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాముని రాము, కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, కోశాధికారి ఉడుగుల కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ లో పాలకుర్తి నుండి ఎంపికైన రాపోలు లక్ష్మణ్ ను మండల ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షులు రాపోలు రాంబాబు, ఉపాధ్యక్షులు గుడికందుల నరేష్, కార్యదర్శి గజ్జి రాజు, సహాయ కార్యదర్శి అశోక్, కోశాధికారి చిరుమల బాబు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు పట్టూరి శ్రీనివాస్, ఎడవెల్లి వెంకన్న, బొమ్మగాని ప్రదీప్, జీడి నరేష్, వర్ధమాన్ శ్రీనివాస్ తో పాటుగా మిగతా ఫోటోగ్రాఫర్లు అభినందనలు తెలిపారు.

# కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పంతకాని తిరుమల సమ్మయ్య



**కాటారం,జూలై 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పంతకాని తిరుమల సమ్మయ్య నియామకం అయ్యారు.ఈ సందర్భంగా కాటారం మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. సంవత్సరాల కాలంగా కాళిగా ఉన్న కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గాన్ని పూర్తి స్థాయిలో నియమించడం పట్ల కాటారం డివిజన్ లోని ఐదు మండలాల ప్రజలు,రైతులు, వ్యాపారస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## వైద్య సేవలో ఏంసిహెచ్ తీరు

# శానిటేషన్ బాగుంది





**జనగామ నవభూమి ప్రతినిధి జులై(25)** వైద్యసేవలో ఎంసిహెచ్ తీరు శానిటేషన్ బాగుందని సీజనల్ వ్యాధులు రాకుండా క్యాంపు నిర్వహించాలని వైద్య అధికారులను తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, వాసం.వెంకటేశ్వర్లు ఐఎఎస్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారిగా (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు)తెలంగాణరాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఐఎఎస్ నియామకమయ్యారు.ఈసందర్భంగా శు క్రవారంసీజనల్ వ్యాధులు.ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి( ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీలు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా ప్రత్యేక అధికారి చంపక్ హిల్స్ లోని మాతశిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్లతో కలిసి సందర్శించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఏంసిహెచ్లో అందుతున్నవైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు ముందుగా ఓపి చిన్న పిల్లల వార్డను పరిశీలించినారు.ఎంత మంది చిన్నారులు వైద్యం పొందు తున్నారని, ఏఏ సమస్యలతో ఇక్కడికి వచ్చారని డాక్టర్లను అడిగి తెలుసు కున్నారు. అలాగే ఏసమస్యలతో ఇక్కడికి వచ్చారని ఎక్కడి నుండి వచ్చారని,ఎన్ని రోజుల నుండి వైద్యం తీసుకుంటున్నారని, టైమ్కు మందులు ఇస్తున్నారా?,డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా? అని పెషేంట్లను అడిగారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పెషేంట్ తల్లిదండ్రులు మాట్లాడుతూ, జ్వరం రావడంతో పిల్లలను ఇక్కడకు తీసుకొచ్చామని అడ్మిట్ అయిన నాటి నుండి నేటి వరకు మంచి వైద్యం అందడంతో పిల్లలు బాగా ఆరోగ్యంగా ఉన్నారని, టైంకి ముందులు, భోజనం ఇస్తున్నారని ప్రత్యేక అధికారికి,కలెక్టర్లకు వివరిస్తూ సంతృప్తివ్యక్తంచేసారు.అనంతరం ఏంసిహెచ్కు సంబందించిన వివిధ విభాగల వైద్యుల,సిబ్బందిలతో ప్రత్యేక అధికారి,కలెక్టర్లు సమీక్షించారు.ఈసందర్భంగా ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు.మాత శిశు ఆరోగ్యకేంద్రంలోవైద్యసేవలుఅందుతున్న తీరుబాగుందని,ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు.నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్ట వచ్చని,.బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నైట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని ,క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంగా ఉండాలన్నారు.ప్రతీ గ్రామంలో సజావుగా శానిటేషన్ జరగాలని ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన అవగాహన కల్పించి వైరస్ బారిన పడకుండా చూడాలన్నారు.వైద్యులు 24 గంటలు అందు బాటులో ఉండాలని మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. ఏమైనా. ఇబ్బందులు ఎదురైతే వెంటనే మాదృష్టికి తీసుకు రావాలన్నారు.పారిశుధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు.ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల వ్యాప్తిని అరి కట్టాలన్నారు.సీజనల్వ్యాధులను అరికట్టడంలో భాగంగా ప్రతీ గ్రామంలో ప్రజలకు పరిసరాలు వ్యక్తిగత శుభ్రత ప్రాధాన్యతపైన అవగాహన కల్పించాలన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు క్షేత్ర స్థాయి నుండి వివిధ శాఖల అధికారులు బాగా పని చేస్తున్నా రన్నారు.తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు. స్పెషల్ ఆఫీసర్స్నునియమించి.పర్యవేక్షణ చేయిస్తున్నామన్నారు.మున్సిపల్ పంచాయతీ వైద్య ఆరోగ్యశాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూలు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్రస్థాయి సందర్శనలు చేసేలా తగుఆదేశాలు జారీ చేశామన్నారు వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు, గ్రామాలలో రెగ్యులర్‌గా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు,గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేకశ్రద్ధ పెట్టామన్నారు.దోమల వ్యాప్తిని నివారించేందుకు మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటి కప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు టీబి ముక్తభారత్ అభియాన్ క్రింద ప్రతీఇంటికి వెళ్లి స్క్రినింగ్ చేస్తున్నారని,ఇప్పటి వరకు 40 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందులో 54,148 మందికి నిర్వ హించడం జరిగిందన్నారు. 3469 ఎక్సేర్లు, తెమడ పరీక్షలు498,సివై టిబి పరీక్షలు 677 మందికి చేయడంజరిగిందన్నారు. అలాగే పక్కాగా ఫీవర్ సర్వే కూడా జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో డిఏంహెచ్వో డాక్టర్ కె.మల్లిఖార్జున రావు, డాక్టర్ నాగమణి ప్రిన్సిపల్ జిఎంసి,డాక్టర్ రాజలింగం మెడికల్ సూపరింటెండెంట్,ప్రోగ్రాం ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**జనగామ నవభూమి ప్రతినిది జులై(25)** సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వైద్య శాఖ అధికారులు జ్వరాలపై సర్వే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క (ధనసరి.అనసూయ)తెలిపారు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాదు నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు సీతక్క ఉన్నతాధికారులు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, డైరెక్టర్ సృజనలతో కలిసిజిల్లాకలెక్టర్లతోసమీక్షించారు. జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు), జిల్లా పరిషత్ సిఈవో మాధురిషాలు పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యలను అందుకు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసు కున్నారు.అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రధానంగా వైద్యశాఖ,పంచాయతీ శాఖ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో క్షేత్రస్థాయిలో మారుమూలగ్రామాల్లోపర్యటించా లన్నారు.వైద్య అధికారులు ఫీవర్ సర్వేచేపట్టాలనిగ్రామపంచాయతీ అధికారులు శానిటేషన్ పై నిరంతరం దృష్టి పెడుతూ పారిశుద్యం మెరుగు పరచాలన్నారు.డ్రైనేజీలు శుభ్రపరచాలని, ఖాళీ ప్రదేశాలలో నిలువ ఉన్న నీటిని తక్షణం తొలగించాలని, వీలు కాని ప్రదేశాలలో మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయించాలని అన్నారు.జ్వరాలు రాకుండాదోమ లార్వా పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వర్షపునీరుకాని,గ్రామ పంచాయతీ సరఫరా చేసిన నీరు కానీ నిలువ ఉంచరాదని, నీరు నిలువచేసుకున్నవాటిపైమూతలు పెట్టి భద్రపరుచుకోవాలన్నారు. డ్రై డే చేపట్టి, కొబ్బరి బొండాలు, పాడైన కూలర్లు,పాత టైర్లు తొలగింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన పరచాలన్నారు. అపరిశుభ్రత ఉన్నచోట శుభ్ర పరుస్తూ బ్లీచింగ్ చల్లించాలని దోమలు ఉన్నచోట ఫాగింగ్ చేపట్టాలన్నారు.మురుగు కాలువలలో దోమలు పెరగకుండా స్ప్రే చేయించాలన్నారు.త్రాగునీటి సరఫరాలో పైపులైన్ల లీకేజీ గుర్తించాలని మరమ్మతులు ఉంటే తక్షణం చేపట్టాలన్నారు.అదేవిధంగా గ్రామపంచాయతీ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రపరచి త్రాగునీటిని క్లోరినేషన్ చేయించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. పనుల వివరాలను ప్రతిరోజు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.గ్రామపంచాయతీ అధికారులు వర్షాలు కురుస్తున్నందున విష పురుగులు సంచరించకుండా చెత్త చెదారం తొలగింప చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచా లన్నారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ వివరిస్తూ ప్రతిరోజు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ అధికారులను అప్రమత్తం చేశామని వర్షాలు నిరంతరంగా కురుస్తున్నందున కార్య కలాపాలను ముమ్మరంగా చేపడుతున్నామన్నారు.చెత్తా చెదారం తొలగిస్తూ అవసరమైన చోట వనమోత్సవాన్ని చేపట్టి మొక్కలు నాటిస్తున్నామన్నారు.వసతి గృహాలు, పాఠశాలలు, వైద్యశాలల్లో పర్యవేక్షణలు చేపడుతున్నామని తెలిపారు.డ్రైడే కార్యక్రమాలను నిరంతరంగా చేపడుతూ ప్రతి ఇంటిలోనూ వర్షపు నీటి నిల్వలు లేకుండా ప్రజలకు అవగాహన పరుస్తున్నా మన్నారు.వైద్యశాలల్లో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ శాఖ అధికారిణి స్వరూప, వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు, మిషన్ భగీరథ అధికారి శ్రీకాంత్, పంచాయతీ రాజ్ ఇంజనీర్ శ్రీనివాసరావులు తదితరులు పాల్గొన్నారు

# వాసవి మాత ఆలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు

**కాటారం,జూలై 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్యుల కుల దేవత అయినటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో భూపాలపల్లి ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారికి శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.మొదటగా అమ్మవారికి కుంకుమ పూజలు,అర్చనలు,అభి షేకాలు,అస్తోత్తర నామాలు,లలిత సహస్ర నామాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.పూజల అనంతరం ఆలయ ప్రధాన పూజారి వచ్చిన భక్తులకు అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.ఈ కార్య క్రమంలో భూపాలపల్లి మహిళా ఆర్యవైశ్య సంఘం సబ్యులు,వనిత కామాక్షి భూపాలపల్లి క్లబ్ సభ్యులు,భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.



# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన పాలకుర్తి సీఐ

### పాలకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి జులై 24:** జనగామ జిల్లా వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు.. పాలకుర్తి మండలకేంద్రంలోని ఎరువులు, పెస్టిసైడ్స్ దుకాణాలను అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, పాలకుర్తి పోలీస్ లు జాయింట్ గా తనిఖీ చేసి యూరియా స్టాక్ ను పాలకుర్తి సిఐ జానకిరామ్ రెడ్డి శు క్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ...ఎవరైనా యూరియాను బ్లాక్ చేసి రైతులకు విక్రయించకుండా చేస్తే అటువంటి షాపులను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్, ఏఈఓ రాధిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం నియామకంపై కాంగ్రెస్ నేతల సంబరాలు





**కాటారం,జూలై 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కి నూతన కార్య వర్గాన్ని నియమించడం పట్ల కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున సాయంత్రం కాటారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన పంతకాని తిరుమల సమ్మయ్య లను నాయకులు ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు.అదే విధంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీలో క్రియాశీలకంగా,నమ్మకంగా పని చేసిన తిరుమల సమ్మయ్య లకు చైర్మన్ పదవి రావడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టును సన్మానించిన తోటి జర్నలిస్టులు



**కల్వకుర్తి,జులై 25,నవభూమిన్యూస్:**-కల్వకుర్తి పట్టణానికి చెందిన రిపోర్టర్ సిరాజ్ ఈనెల 26 తేదీన తన సోదరుడితో కలిసి మక్కా ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా కల్వకుర్తి జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మక్కాయాత్ర ముగించుకొని ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ముకురాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన ఎంపీడీవో

**కల్వకుర్తి,జులై 24,నవభూమి,న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం ముకురాల గ్రామపంచాయతీలో మొత్తము 8 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. ఇండ్ల నిర్మాణాలలో భాగంగా నిర్మాణం దశను ఎంపీడీవో వెంకటరాములు, పంచాయతీ కార్యదర్శి దీప పరిశీలించడం జరిగింది.అదేవిధంగా మండలంలో 426 ఇండ్లు మంజూరు అయ్యాయి అని,అందులో 300 ఇండ్లు ప్రోగ్రెస్ లో ఉన్నాయి అని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు.మిగతా ఇండ్లు ఈ నెల 31 నాటికి ప్రారంభించక పోతే ఇండ్లను రద్దుచేసి వేరే అర్హులకు ఇవ్వవలసి ఉంటుంది.కావున ఇండ్లు మంజూరి అయిన లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల బేస్మెంట్ నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ వెంకట్రాములులబ్ధిదారులకు తెలియజేశారు.



నవభూమి
www.navabhoomi.in





## ఆర్థిక వృద్ధి సాధించాలి..ఆదర్శంగా నిలవాలి

**సిరిసిల్ల జులై 25 నవభూమి బ్యూరో:** ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి యూనిట్లతో ఆర్థిక వృద్ధి సాధించాలని, మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామంలోని శ్రీ వర్షిని గ్రామైక్య మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయ దుకాణాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్




**కల్వకుర్తి,జులై 24,నవభూమిన్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ లలో భాగంగా జిల్లా ఎస్పి పోలీస్ స్టేషన్ లోని వివిధ రికార్డు లను పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ రిజిస్టర్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కి వచ్చే పిటిషన్ లను నమోదు చేస్తున్నారా లేదా రోజుకి ఎన్ని పిటిషన్ లు వస్తున్నాయి వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారు అని రిసెప్షనిస్ట్ మహిళా కానిస్టేబుల్ మహాలక్ష్మిని అడిగి తెలుసు కొని తగు సూచనలు ఇవ్వడం జరిగింది. తదుపరి పోలీస్ స్టేషన్ లాక్ అప్ రూమ్ ని పరిశీలించడం జరిగింది. లాకప్ రూమ్ ని ఏవిదంగా నిర్వహిస్తున్నారు అని డ్యూటీ లో వున్న హెడ్ కానిస్టేబుల్ ని అడిగి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని ఏ ఎస్ ఐ ల తో మాట్లాడుతూ సరిగ్గా నేమ్ ప్లేట్ మరియు యూనిఫామ్ సరిగ్గా లేనందున వారికీ వార్నింగ్ ఇవ్వడం జరిగింది. డ్యూటీ లో వున్న ప్రతి ఒక్కరు యూనిఫామ్ ని సరిగ్గా సరియైన విధంగా నిబంధనలకు అనుగుణంగా ధరించాలని చెప్పడం జరిగింది. మళ్ళీ ఇలాంటి తప్పులు చేస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరంసిఐ నాగార్జున నాగార్జున, డి.ఎస్.పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి తో మాట్లాడుతూ ఇటీవల జరిగిన దొంగతనాల ఇన్వెస్టిగేషన్ ఎంత వరకు వచ్చింది అని తెలుసుకున్నారు. పట్టణంలో జరిగిన దొంగతనాలను చేధించి,దొంగతనా లు జరగకుండా పెట్రోలింగ్ చేయాలనీ సూచించారు. మరియు పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశీలించి వర్షాకాలంలో పెరిగే పిచ్చి మొక్కలను తొలగించి, దోమలు లేకుండా చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. కల్వకుర్తి పట్టణం శరవేగం గా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఇందులో కాలనీ లు పెరుగుతుండడం తో కొన్ని కాలనీలు దూరంగా ఉండి జనసంచారం తక్కువగా వున్న ప్రాంతాలలో తప్పకుండ ఆయా కాలనీ ప్రజలు,కాలనీ సంఘాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ ఐ మాధవరెడ్డిఇటీవల జరిగిన దొంగతనం ఇన్వెస్టిగేషన్ డ్యూటీ, మరియు నాంపల్లి కోర్టు డ్యూటీ నిమిత్తం హైదరాబాద్ కీ వెళ్లడం జరిగింది.

## మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ విగ్రహానికిఅవమానం

### కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్లో రాజీవ్ గాంధీ విగ్రహం



**కల్వకుర్తి,జులై 25,నవభూమిన్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో గత ప్రభుత్వం చేపట్టిన రోడ్డు వెడల్పు పనులలో భాగంగా హైదరాబాద్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ లో పెట్టడంజరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమిపాలై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న కల్వకుర్తి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేటి వరకు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఎక్కడ పెట్టలేదు. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం కనిపించడం లేదా? ఇప్పుడు ఎంతోకాలంగా వ్యవసాయ మార్కెట్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యానికి కన్నీరు పెట్టుకుంటుంది. మన ప్రాంతవాసిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టి పెరిగిన జిల్లాలో ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి పునాదులు వేసిన వ్యక్తి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహానికి ఇది ముమ్మాటికి ఘోర అవమానమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు వ్యవహరించడం కల్వకుర్తి పట్టణంలో చర్చనీయాంశమైంది. తక్షణమే స్పందించి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఇప్పటికైనా కల్వకుర్తిలో ఎక్కడైనా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా వేచి చూడాలి రాజీవ్ విగ్రహాన్ని ఎక్కడ పునర్నిస్తారో.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**చేగుంట జూలై 25 నవభూమి** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బక్కన్న బిక్షపతి 45.000.రూపాయలు రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ సర్పంచ్, టెలికం బోర్డు మెంబెర్,బీజేపీ సీనియర్ నాయకులు మంద బాల చందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సోషల్ మీడియా ఇంచార్జ్ బాహుబలి నాగరాజు,బూతు అధ్యక్షులు రావుల రమేష్,శంబుని వేణు,కాంతారావు మరియు బీజేపీ సీనియర్ నాయకులు మంద రామకిష్టయ్య,జ్ఞానేశ్వర్ గౌడ్,తలారి వెంకటి,తిగుళ్ల శ్రీనివాస్,తిగుళ్ల బాలయ్య ముప్పుడి బాల్ నర్సింలు,మంద రమేష్,బోండ్ల యాదగిరి,మంద నర్సింలు,%వీ ఇ%.మైనొద్దీన్,,తిగుళ్ల కుమార్,మల్లేశం,తోట నాగరాజుఉప్పరి రాము,బోయిని నర్సింలు వీరితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### మంత్రి శ్రీధర్ బాబుపై

# అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

◆ పుట్టమదూకర్ చేసే సహాయాలు స్వార్థంకోసమే ◆ ఈత గింజంత చేసి తాటి గింజంత చెప్పుకోవడం సిగ్గుచేటు



**కాటారం,జూలై 25 నవభూమి ప్రతినిధి:** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కేవలం స్వార్థం కోసమే సహాయాలు చేస్తున్నారని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విమర్శించారు. శుక్రవారం రోజున కేటీఆర్ పుట్టిన రోజున గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమాన్ని ఎస్సీ,ఎస్టీ,బీసీ నాయకుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి పుట్ట మధు కాటారం మండలం లోని నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థినికి సహాయం చేసి మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ల మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మంథని ప్రజలు నిన్ను నమ్మి,నీ మోస పూరిత హామీలతో గెలిచి మీ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఎ ఒక్క నిరుపేద కుటుంబానికి సహాయం చేయకుండా, నేడు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన అనంతరం మా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వం లో ఉన్నత స్థానంలో ఉండి మంథని నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నిలుపు తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మీద అసంస్కారంగా మాట్లాడటం సరికాదని,మా నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు కు వారి తాతల కాలం నుండే కొన్ని వందల ఎకరాలు పేద దళిత కుటుంబాలకు దానం చేశారని,వారు కుడి చేతితో సహాయం చేస్తే ఎడమ చేతికి తెలియదని,మీరు ఈత గింజంత చేసి తాటి గింజంత చెప్పుకోవడం సిగ్గుచేటని, గతంలో మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉండి మన ప్రాంత ప్రజల శ్రేయస్సు ను గాలికి వదిలేసి వేల ఆస్తులను అక్రమంగా సంపాదించుకొని నేడు చిలుక పలుకు లు పలకడం విడ్డూరంగా ఉందని అన్నారు. మాట మాటికి స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు గురించి సంస్కార హీనంగా ఆరోపణలు చేయడం,నీ రాజకీయ ప్రస్థానంలో శ్రీపాదరావు వెంట ఉండి రాజకీయ ఓనమాలు నేర్చుకొని వారి అకాల మరణం తర్వాత నీ స్వార్థ రాజకీయాల కోసం ఆ మహా నాయకుని గురించి ఇష్టానుసారంగా మాట్లాడటం సరి కాదని,పేద బిడ్డ నని అటుకులు తింటూ బ్రతుకుతున్న అని చెప్పుకొని ఎమ్మెల్యేగా గెలిచి కోట్లతో కోటలు కట్టు కున్నావని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. నేడు ఎంబీబీఎస్ విద్యార్థినికి సహాయం చేస్తున్నాను అని చెప్పి మా మండలానికి చెందిన మా దళిత నాయకులతో సహాయం చేపిస్తున్నావు,ఇది కేవలం మీ రాజకీయ ఉనికి కాపాడుకునేందుకే ఈ చిల్లర రాజకీయాలు,మరొక్కసారి మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ల గురించి అజాత శత్రువు స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు మీద అసత్య ఆరోపణలు చేస్తే ఊరు కునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు



**కాటారం,జూలై 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గురువారం రోజున కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్ అధ్యక్షతన కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ చేతుల మీదుగా బారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేస్తూ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా కాటారం గ్రామానికి చెందిన గంట వెంకటస్వామి కూతురు జ్యోత్స్న కు ఎంబిబిఎస్ మెడికల్ సీట్ సంపాదించింది కాని ఆర్థిక స్థోమత లేక,కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడు తుండడంతో మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ దృష్టికి తీసుక వెళ్లడంతో మంథని నియోజక వర్గంలోనిబిఆర్ఎస్ నాయకుల సహాయ సహకారాలతో సుమారుగా రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయ నున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పుట్ట మదూకర్ మాట్లాడుతూ.. కేటీఆర్ జన్మదినం సందర్భంగా శాలువాలు కప్పు కోవడం,కేక్ లు కట్ చేయడం లాంటి పనులు కాకుండా పేదలకు సహాయం చేయాలె అనే దృడ సంకల్పంతో మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెట్టిన గిఫ్ట్ ఏ స్మైల్ లో బాగంగా ఈ రోజు ఎంబిబిఎస్ విద్యార్థి గంట జ్యోత్స్న అనే నిరుపేద విద్యార్థికి చదువుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చూసుకుంటానని హామీ ఇస్తూ,మొదటి సంవత్సరం ఖర్చులకు గాను సుమారు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరుపేద అమ్మాయి పై ఎన్నిసార్లు పత్రికల ద్వారా,డైరెక్ట్ గా ఎవరికి చెప్పిన పట్టించు కాలేదని,కనీసం కాటారం మండలం నుండి ప్రతి సారి ఎలక్షన్ లలో అధిక మెజారిటీ వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ,ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి గా మంచి హోదాలో పని చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కూడా ఈ పేద ఎంబిబిఎస్ విద్యార్థి పట్ల పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్,భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కు రాకేష్, మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, పార్టీ నాయకులు జక్కు శ్రావణ్ కుమార్,రామిల్ల కిరణ్,శ్రీ లక్ష్మి చౌదరి,మానం రాజబాపు,కాటారం డివిజన్ లోని ఐదు మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# హై స్పీడ్‌లో ఉచిత బస్సు

- ◆ కల్వకుర్తిబస్ స్టేషన్‌లో సంబరాలు
- ◆ నేడు రాష్ట్ర వ్యాప్తంగా 97 డిపోలు 341 బస్ స్టేషన్లలో సంబరాలు
- ◆ 200 కోట్ల మంది మహాలక్ష్మిలు ప్రయాణం
- ◆ వారికోసం అయినఖర్చు రూ. 6,700 కోట్లు

**కల్వకుర్తి,జులై 23,నవభూమిన్యూస్:**–తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారనికల్వకుర్తి ఎమ్మెల్యే, కసిరెడ్డి నారాయణరెడ్డితెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు రూ.6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా(బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341బస్ స్టేష న్లలో సంబురాలు,ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమ లవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్ లు, ఇతర సిబ్బంది, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ అభి నందించారనీ ఎమ్మెల్యే గుర్తు చేశారు. సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత,ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి మహిళా నెలకు రూ. 45 వేల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటూన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్లలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పిలుపునిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని.. అన్ని డిపోల్లో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సంబురాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమావేశానికి ఆహ్వానించాలని.. మహిళా ప్రయాణీకులతోపాటు ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలన్నారు. డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతితో సత్కరించనున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలను నిర్వహించాలన్నారు. పుస్తకాలు,వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలని సూచించారు. పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలని అధికారులను ఆదేశించారు. 18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.. ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పథకంలో లబ్దిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.. ఈ పథకాన్ని.. దిగ్విజయంగా అమలు చేయడంలో.. భాగస్వాములైన..ఆర్టీసీ కార్మికులు,సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలుతెలియజేశారు.





## బీమా సంరక్షణ అనేది ప్రతి ఒక్క కుటుంబానికి అవసరం




**చేవెళ్ల, జూలై 25, నవభూమి:** బీమా సంరక్షణ అనేది ప్రతి ఒక్క కుటుంబానికి అవసరం అని భారతీయ జీవిత బీమా సంస్థ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం శంకర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ సుధాకర్ గౌడ్ ఈనెల 7న ఏడు పాలసీలు ఒకటే రోజు చేసి డివిజనల్ అధికారులచే శభాష్ అనిపించుకున్నాడు. అనంతరం ఎల్ఐసి ఏజెంట్ సుధాకర్ గౌడ్ ను పై అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుధాకర్ గౌడ్ లాంటి ఏజెంట్ ను ఆదర్శంగా తీసుకొని మరి కొంత మంది ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో మరెన్నో కుటుంబాలకు భీమా రక్షణను అందిస్తూ ఆర్థికంగా స్థిరపడేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ఐసి ఏజెంట్లను కోరారు. ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరు బీమా చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలు బీమా తీసుకునేలా వారికి తెలియజెప్పి ఏజెంట్లు కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ శ్రీరాములు, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాదరావు, మేనేజర్ సేల్స్ ఏవీఎస్ సుధాకర్, వికారాబాద్ బ్రాంచ్ అభివృద్ధి అధికారి బాదం లక్ష్మీనారాయణ ఎల్ఐసి ఏజెంట్లు ఈ అశోక్ గౌడ్ కే సుధాకర్ విష్ణు వెంకట్ రెడ్డి , వికారాబాద్ ఏజెంట్లు పాలసీ హోల్డర్లు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో సమస్యలు పరిశీలించిన కమిషనర్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ నాగలక్ష్మి



**మిర్యాలగూడ నవభూమి, జూలై 25–** మిర్యాలగూడ పట్టణం ఉమ్మడి బాపూజీ నగర్ 7వ వార్డులో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ అధికారులతో కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి సీతక్క పాతూరి శరత్ తో కలిసి మాస్ మీటింగ్ నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణం ఉమ్మడి బాపూజీ నగర్ ఏడవ వార్డులో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ అధికారులు సిబ్బందితో కలిసి నూతనంగా నిర్మించిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ నాగేంద్ర స్వామి గుడిని పరిశీలించి చాలా అద్భుతంగా నిర్మించారని కమిషనర్ అన్నారు.. అనంతరం వార్డులో మాస్ మీటింగ్ నిర్వహించి సమస్యాత్మకమైన డ్రైనేజీలు, రోడ్లు, కల్వర్టులు, లైట్లు మరియు రోడ్డుకిరు వైపులా ఇబ్బందిగా ఉన్న చెట్లు, చదరాన్ని అనేక సమస్యలను కమిషనర్ అధికారులు పరిశీలించారు. పరిశీలించిన తర్వాత అధికారులతో మాట్లాడి వారికి తగు సూచనలు చేస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని స్థానిక మాజీ కౌన్సిలర్ నాగలక్ష్మికి తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి,జులై 24,నవభూమి:–** గట్టుఇప్పల పల్లి గ్రామానికి చెందిన ఏదుల అశోక్ విఠాయిపల్లి దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్.గత నాలుగు రోజుల క్రితం విటాయిపల్లి దగ్గర రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఎదుల అశోక్ కుటుంబాన్నిఓదార్చి మనోధైర్యంఇవ్వడం జరిగింది. మరియు ఆర్థిక 5000/- సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ జడ్పిటిసి పద్మ నరసింహ,గోపాల్ నాయక్, నల్లపురం శ్రీనివాస్ రెడ్డి, జోతయ్య, మరియు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు మరియు నాయకులు గట్టు ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకరాల అశోక్ గౌడ్,కావాలి కృష్ణ, ఏదుల రాజు, కనుగుల జంగయ్య,ఆంజనేయులు గౌడ్,శరత్ చంద్ర,అనిల్,జినుకుంట్ల భాస్కర్,కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యతోనే విజయం, పేదవారి చదువుకు అండగా నిలచిన ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి,జులై 22,నవభూమి:–** కల్వకుర్తి మండలం మార్చాలా గ్రామానికి చెందిన ఇమ్మడి ధనుష్ 10 వ తరగతి పూర్తి చేసుకొని ఇంటర్మీడియట్ చదువుల కొరకై ఉప్పల వెంకటేశ్ నీ సహాయం కోరగా జరిగింది. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి మాజీ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ హైదరాబాదులోని తన నివాసంలో 10,000(పదివేల రూపాయలు) ఆర్థికసాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్చాలా గ్రామ %దీ=ూ% పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడునిజాముద్దీన్,నారాయణ తదితరులు పాల్గొన్నారు